13376

శ్రీ లక్ష్మీనారసింహ శతకము

శ్రీమత్సద్గురవే నమః

శ్రీరస్తు.

శ్రీలక్ష్మీనారసింహశతకము

ఇది

భక్తహృద్రంజకరంబుగా నుండునట్లు

ప్రత్తిపాటి నాగభూషణముచే రచింపబడి

పండితులచే బరిష్కరింపబడి

రాజమహేంద్రవర శాస్త్రజ్ఞులును బ్రహ్మశ్రీ వేపూరి ముదుకయ్య

పంతులుగారి ప్రియశిష్యులును నగు

వేదా వెంకటకృష్ణయ్యగారి ప్రోత్సాహముచే

ఈ గ్రంథమందుదహరించిన భగవద్భక్తుల ధనసహాయమువలన

ముద్రింపబడినది.

మొదటికూర్పు 1000 ప్రతులు.

కాకినాడ.

విద్యావినోదిని ముద్రాక్షరశాలయందు ముద్రితము.

1911

[illegible]

...స్వామి గారు—
...చలమయ్య గారు-
...టిచిన్నయ్య గారు—
...విశ్వనాథం గారు -
...శంభులింగం గారు-
కాడిచిన్న అమ్మన్న అండ్ బ్రదర్సు గారు-
అరవరామస్వామి అండ్ సన్సు గారు
గొల్లి మంగయ్య గారు-
కాకరపర్తి పల్లయ్య గారు-
అరవవీరాస్వామి గారు—
దేవనశెట్టి వెంకటరత్నం గారు—
దేవనశెట్టి నూకయ్య గారు—
పూసరపు నారాయణమూర్తి గారు—
బందరువీరేశలింగం...
కందుల వెంకట్రామ... గారు—
పువ్వాడ లక్ష్మీనరసింహం గారు-
వంకెద్దు నాగయ్య సన్సు గారు-
పలుమూరి రామన్న గారు—
కంకటాల నారాయణమూర్తి గారు—
పట్నాల సుబ్రమణ్యం గారు—
...బ్రహ్మానందాచార్యులు గారు
సీతంకుర్తి రామమూర్తి గారు
...స్వామి గారు
ముల్లెల ముక్తేశ్వరరావు గారు
నక్కా వీరబ్రహ్మం గారు
మద్దుల రామస్వామి గారు
బొల్లాప్రగడ నారాయణ గారు
ఆకుల సత్యనారాయణ గారు
మద్ది వెంకన్న గారు

...లస్వామి గారు
మంప వెంకన్న గారు
...గారు
...వెంకటరత్నం గారు
మంప అప్పన్న గారు
కలిమిరెడ్డి అప్పలస్వామి గారు
...రెడ్డి బుచ్చన్న గారు
...అయ్య గారు
అప్పన సుబ్రమణ్యం గారు
D. Govindaswamygaru, Driver
కిర్లంపల్లి సన్యాసి గారు
సప్పా రాజయ్య గారు
మద్దాల రాజయ్య గారు
కపులూరి సూర్యనారాయణ గారు
సుంకాపిల్లి రామయ్య గారు
గ్రంధి గవరయ్య, మల్లవరపు రామరాజు గార్లు
సోలస వెంకన్న గారు
కుమ్మరకుంట్ల అమ్మన్న గారు
బాలిశెట్టి ధర్మయ్య గారు
కొత్త అమ్మన్న గారు
అన్నదేవర జగ్గయ్య గారు
దేవరపల్లి వెంకటనరసింహం గారు
రాయపూడి అప్పన్న గారు
జట్లారి మంగయ్య గారు
ముల్లేటి అప్పలస్వామి గారు
మందరపు చిన అప్పల నరసింహులు గారు
అల్లక సత్యదాసు గారు
దొడ్డిపట్ల వీరాస్వామి గారు

చ. శ్రీమహనీయమూర్తులు సచిత్రమునందు మహోన్నత...
...లక్ష్మీనరసింహశతంబును సత్కృపా...
...ద్రవ్యమిచ్చి కడు నింపుగ గీలవహించు వారికై
[illegible]

శ్రీమత్సద్గురవే నమః

శ్రీ లక్ష్మీనారసింహ శతకము.

సీ॥ శ్రీరమామణినాథసింహామస్తక దేవ మునిగణవందితా కనకచేల। సచ్చిదానంద యోగాసర్వభూతాత్మక దీనపోషక నామధేయ శౌరి। కమలగర్భ ముకుంద కంజాక్ష నాగేంద్ర శయన మాధవ శంఖచక్రహస్త। త్రిగుణాత్మ ఓంకార దివ్యతేజస్ఫూర్తి కృష్ణ వేదపురుష విష్ణుమూర్తి। యనుచు నీరీతి నే వేళ నమితభక్తి భజన జేసెద నాకిమ్ము పరమముక్తి। పత్రిత పాట్నాగభూషణ చిత్రకామ। స్థిరపదంబిమ్ము మాకు లక్ష్మీనృసింహ॥ ౧॥ అవని నేనుద్భవంబైన కాలమునుండి తెలిసి నేరని దోసములననంత। ములనొనర్చితి గాని మూర్ఖుండనై దాని దోలు మార్గము గానజాలకింత। లంతని చెప్పగా నలవిగాని విచారమబ్బి వేరొక దారి నరయలేక। భక్తవత్సలుడంచు భక్తి నీకిదె నూరు సీసపద్యము లేను జెప్పి నాడ। గాని లక్షణమేను గాంచి వ్రాయగ లేదు ఛందస్సు నెట్టిదో చదవలేదు చిత్తమున నిన్ను నిల్పి నే జెప్పినాడ। గాన తప్పులు మన్నించి గావదలతు॥ ప్ర॥ స్థిరముగాను బ్రహ్మ శివ దేవతులతోడ నాదిశక్తికి బుట్టియులరినావు। యామహాత్త కామాంధమై పుత్రుని బొందంగ జూచిన నీమాయ ద్రోచినావు। యామె మూడవకన్ను హారు నిఫాలంబున నుంచి నీ తల్లిగాల్పించినావు। మరియుచు నాబుగ్గి మూడు కుప్పలు చేసి లేజవ్వనవు స్త్రీల లేపినావు। గాన నీమాయ దెలియంగగలరె మెవరు। మునులు నీమాయ దెలియక మోసపోరె॥ ప్ర॥ ౩॥ జనని భస్మీభూతమును జేసి మూడగు భాగంబులుగ భూతిబంచినావు। అందొక్క భాగంబునతి రౌద్రగుణమైన యింతి జేసియు శంభుకిచ్చినావు। ఉరుతమోగుణము చేనొక్క భాగము దీసి స్త్రీ జేసి నలువకుం జేర్చినావు। సత్వగుణంబు చే సరగ మూడవ పాలు పొలతి జేసుక నీవు పొందినావు। ఇట్టివాడవు నన్ను బ్రోచుటెంత నీకు। జాల మేల నన్ను గావు బాలకుడను॥ ప్ర॥ ౪॥ విశ్వబ్రహ్మను బిల్చి వింతయా త్రిపురముల్ గట్టించి యశము నందగల్గినావు। సత్యలోకమునకు సార్వభౌముని గాగ బ్రహ్మదేవుని జేసి ప్రబలినావు। మరియు కైలాస ము మాపతికర్పించి మేలైన వైకుంఠ మేలినావు। పుణ్యమూర్తుల కొక్కపురి నిర్మితము చేసి దేవేంద్రపురి యని తెల్పినావు। సృష్టి గల్పింపన జుని శాసించినావు। పరగ జంపగ యముని నేర్పరచినావు। ప్ర॥ ౫॥ నామరూపము లేని నారాయణుడవయ్యు ధరణి సృష్టికి రూపు దాల్చినావు। ప్రతియుగంబున ధర్మపద్ధతుల్ బోధింప సమకట్టి కర్మముల్ సలిపినావు

సకలప్రాణములందు సమభావమున నుండి మాయ నడ్డము వెట్టి మసలినావు। ని
న్నెరింగిన సృష్టి నిహతి నొందునటంచు కామ మోహంబులం గట్టినావు। ఇన్నిటి
ని ద్రోచి నిను జూచుటెట్టులింక। తండ్రివని యాసగొంటి ప్రత్యక్షమవుము॥౬॥
అఖిలభూతంబుల కాధారుడవు నీవె యాభూతకోటి సంహారివీవె। పాపపుణ్యం
బుల బాలించు దొరవీవె పాపపున్నెములిచ్చు ప్రభుడవీవె। జగతి కర్మ విధించి జ
రుపువాడవు నీవె కారగాదను మదెల్పు గురుడవీవె। మోహవారాశిలో మును
గ ద్రోచుట నీవె తగదని బోధించు తండ్రి వీవె। కొన్ని నాళ్లకు తనువుల గూల్పనీవె
చాల నేడ్పించు చుట్టాలన మితి వీవె॥ ప్ర॥౭॥ అవని ప్రాణులనీవె యాదరించక యు
న్నరాతిలో గప్ప యేరీతి బ్రదుకు। నచరాదులందు నీవలరు చుండక యున్న నడవి
చెట్లకు జలంబమరు టెట్లు। విహగరాసుల నైన సహజవృత్తి నిజూడ కున్న వాటి
కి మేతయొదవు టెట్లు। దీనపోషక నామధేయమన్వర్థమైన వనవాసులను బ్రో
చువారలెవరు। స[illegible]జీవుల సమవృత్తి సాకుచుండు। వాడు నీకన్న వేరొండు
వాడు లేడు॥ ప్ర॥౮॥ మాయదేహంబుల మానక వేవేలు చిత్రవిచిత్రము
లేసినావు। తెరచాటు దీపంబు కరణి దేహంబుల దగిలి తేజంబు నందనిపినావు।
బొమ్మలాటల బోలె బొందుల నూయుచు కూలిలేకాడింపజాలినావు। అహికి
మండూకంబు నాహారమిడినావు మొరగ కేలికి పాము నిచ్చినావు। వరుస బుట్టిం
చు గిట్టించు వాడవీవె। వసుధ నీ తేజమును లేని వస్తు వేది। ప్ర॥౯॥ నరునకు మరణం
బుదరి జేరుతరి నీవు గాలిరూపంబున గదలి వచ్చి। తేజస్స్వరూపాకృతి దివికేగి నీవంత
వర్ష ధారలతోడ వసుధ గురిసి। సస్యంబులం జేరి చాల బీజంబులై నరునకాహార
మై మరియు నీవు। పురుషుని శుక్లమై పొలతికి రక్తమై నతిపతుల్ రతిగూడు సమ
యమందు। పురుషునకు మూత్రమార్గాన బొల్పు మీర। గదలి స్త్రీగర్భమున
జేరగలవు నీవు॥ ప్ర॥౧౦॥ పురుషుని శుక్లమా పొలతి గర్భము జేరి శోణితమిశ్రమై
నుద్దగట్టి। పిండమై దినమును బెరుగుచు దగ నారు నెలలకంగములన్ని గలుగు
నంత। నూర్ధ్వముఖము నుండి మొనరంగ జీవుండు వచ్చి యాపిండాన వడిగ జేరు
నంత బూర్వజ్ఞానములరు చుండుట చేత వెనుకటి జన్మంబుల నుదలంచి। యమిత
దుఃఖాంబుధిం గ్రుంగి యటమటించి। మిగుల నుతి జేయు జుమి నిన్ను మేదినీశ॥౧౧
కను కెపిలంబైన కసుమాల త్రొక్కులో నణగియుండగ నోపదు జీవు। దయ్య
మొమున్న నేనాకొక్కట్లు లాలించినదు వసందున నెట్టినరకమబ్బె। కడునసహ్య
మైన కసుమాలడొక్కలో నివసింపలేనయ్య నీరజాక్ష। మరల భూమిని జేరి దురి

తమార్గింపంగబంపుచుంటివెనన్ను పద్మనాభ। నరకకూపానద్రోయకో నాగ
శయన। యనుచునీరీతి గాజీవుడడలుచుండు॥ ప్ర॥౧౨॥ మునికిడొక్కనుజీవిమూ
డుమాసంబులుగర్భనరకమిట్లుగడపి వెన్క। నవమాసములునిట్లునాలికంద
మునొందినంతనొప్పులుబుట్టునతివకవుడు। మరణకాలంబందుమతివెట్లుమా
రునోయటులజీవికిజ్ఞానమరుగుచుండు। మరణమొందెడువానిమనసెంతభ
యమానోయవనిబుట్టగజీవికట్టులుండు। శేషకర్మమనుభవించశీఘ్రముగను
గర్భమునువీడిజీవుడీకలికిజిక్కు॥ ప్ర॥౧౩॥ అవనిస్పర్శనుజీవుడాఘ్రాణమొనరిం
చినంతపూర్వజ్ఞానమంతమొందు। కలిమాయలోజిక్కకావుకావనిజీవు డేడ్వ
సాగునుబుద్ధిహీనుడగుచు। బొందినీషడ్గుణంబులుబుట్టినాదు చేదినమొక్కరీ
తిగదేజరిల్లు। బూర్వమేమైన తాబుణ్యమార్జించినసదిజ్ఞానబీజమైయాదిబుట్టు
నదియునీరీతివృద్ధియై యలరిగురుని। జేరినినుజూచికడతేరి చేరునిన్ను॥ ప్ర॥౧౪॥
నరునకునూరువత్సరములాయువు దెల్పి సగపాలునిద్రచేజనగ జేసి। యందు
లోపల బాలయౌవనకౌమారవృద్ధాప్యములునాల్గువిధములుగను। జేసిబా
ల్యంబునజెలువలతోగూడియాటపాటలకాలమలరగడిపి। యందుముప్పది
యేండ్లనంధకారంబైనసంసారమునద్రోచినంగ్రహించి। మరియుగ్రమమున
నాయువుమలపుచుంటి-వింకనినుజూచికడతేరుటెప్పుడయ్య॥ ప్ర॥ ౧౫॥ కౌ
మారముసఫుత్రిగతికియోచనవెట్టికొంతప్రాయముపోవగుంజినావు। వృద్ధా
ప్యమునబాలువిధిజ్ఞానహీనుడై యుండజేసియునేండ్లనిండజేసి। మంత్రశక్తి
నిగట్టిమానకచంపినసర్పమట్టులమమ్ముజాఱుగొట్టి। పెక్కులౌకనుమాలడొ
క్కలలోద్రోచి పాపకూపంబునబడగజేసి। నాకవింకెట్లుబాయునీనరకసమి
తి-నీదుకృపలేకపోవునేనీరజాక్ష॥ ప్ర॥౧౬॥ భూతపంచకమొక్క బొమ్మగా
నియమించి నరములనెడితీగె ల్లోనగట్టి। యారుమరలుబొమ్మ కమరించి
తగమూడు తెరగులాటలునాడుతీరువెట్టి। జీవుడనుచునొక్కతావునింజనువె
ట్టి బోయలరొక చోటబూనియుంచి। బ్రహ్మతేజమనుచుబడబానలంబయ్యు
బోయలరుననీవుబొలుపుమిగిలి। బుద్ధిమననమనుశైత్రివర్గపూనిక-తోడ-నుంచి
యీబొమ్మలాటలాడించినావు॥ ప్ర॥ కాళ్లు చేతులులేకగడలుపెట్లాబొమ్మ
మరలేకయవియన్నిమనలుపెట్లు। ఇట్టియాటయటంచునెరిగింపకున్నయా
మరజేయుసార్థక్యమరయగలదె। యేయాటదెల్పుటకేమైనవీలానె యింజ
నచ్చటలేకమెంచిచూడ। బోయిలరుననగ్నిపొలుపొందకాయింజ నుండిశా

ర్ధకమేయిబండవోలె-గానగర్మకుజీవుడేకర్తయెట్లు- తెరనుబొమ్మెట్టులాడు
నువరుసులేక॥ప్ర॥౧౮॥ చిత్రరువేకర్తజేసినాట్యముసేయుతోలుబొమ్మలవా
నిబోలెనీవు। జీవునికర్తగాజేసిమాటుననుండియాడించుచుంటివీవవనినంత।
బుద్ధిచిత్తంబుటీబొమ్మనాడించంగ గాచియుండుటచేతగర్తతైరి। మంచిచె
డ్డలుదెల్పిమనసునునడిపించునదిబుద్ధియగుటచేననిగర్మ-ములనువాగ్జించు
టకుబుద్ధిమూలమగును-నట్టిబుద్ధికిగారణంబగునుమైత్రి॥ప్ర॥౧౯॥మత్స్యంబు
కూర్మంబుమారివరాహమున్నృసింహముకల్కి-బుద్ధుడునరయనీవె। వామన
శ్రీకృష్ణరామచంద్రనరేంద్రభార్గవరామాదిబలులునీవె। సూర్యచంద్రులు
నీవెచుక్కలన్నియునీవెగగనభూములువగ్నిగాలినీవె। జలములన్నియునీవె
జగతినంతనునీవెలోనవేల్పులునీవెలోకనాథ- ఔంనీమాయగనమండహాస
మయ్యె-యెరుకపడెనాకునీమర్మమించుకంత॥ప్ర॥ ౨౦॥ వేదాలపైజనుల్వి
శ్వాసముంచంగ మత్స్యమైసోమకున్మడియజేసి। ధరణినీబలదయదాక్షిణ్యా
ముల్దెల్పకూర్మమైబంగారుకొండనెత్తి। గర్వోన్నతులకిట్టిగతిగల్గునని తెల్ప
బందివైహేమాక్షవరునిద్రుంచి। భక్తులబాధింపపాటిగాదని తెల్పనరసింహ
మైదైత్యవరునిజీల్చి-నాడవేమందునీమాయనళినగర్భ-మరియువినుకొంతనీ
మాయమునవిచేతు॥ప్ర॥ సత్యధర్మంబులంజాలనేర్పగివామ నుడవయ్యుబలి
నిమూడడుగులడిగి। యిచ్చినంతెనెనీవుమెచ్చి యాతనికెంతొహెచ్చుమార్గ
ముజూపియేలినావు। పరకాంతలనుగోరబనికిరాదని తెల్ప రాముడైచంపవే
రావణేశు।నవనిబ్రాహ్మణవిత్తమాశింపరాదనిభార్గవరాముగాబ్రబలినావు
నీవుజంపినవారంతనీదుసృష్టి।లోనగాకెట్లువచ్చిరోలోకనాథ॥ప్ర॥౨౧॥జగతి
గారడివాడుజనులకన్నులుగట్టిచిత్రవిచిత్రముల్ చేసినట్లు। అద్దమందునజూ
చిదిద్దుకొన్నవిధంబు మాయనద్దంబట్లుమ్మకుగుబెట్టి । తనువులబుట్టించితను
వులగిట్టించి నీతిఖ్యాతులుభూమినిలిపినావు। గాకనిన్నెదిరింపగానెవ్వడోపు
ను నాతనిసృష్టించునజుడెవండు-మరియునాతనినాడించుమహిమయెద్ది-వా
నిలోనున్న తేజంపువస్తువేది॥ప్ర॥ హేమకశ్యపుద్రుంచు హేతువునైనాడు
ప్రహ్లాదుబుట్టించిపరమపదవి। నిచ్చినాడవుగాననెంతొభక్తుండయ్యెనాతీరు
నేనెట్టులాడునయ్య। నీకృపచేబుట్టినిత్యగానముచేయు నారదుసాటినేనగు
టయెట్లు। నీదుచెల్లెలుగాననెలతమానముగాచి తట్టిపాంచాలినేనగుటయె
ట్లు-గాననిటువంటివారినిగావనేమి-కీర్తిఘటియించునన్నేలికీర్తినందు॥ప్ర

అన్నమర్మము దెల్పినటువంటియారావణానుజు రక్షించుటబ్బురంబె యా
లితో బుట్టినయైరావతముబట్టినట్టిమకరినిద్రుంచుటద్భుతంబె సోదరివిధవై
నజూడలేనువిచారమనిపాండవులబ్రోచుటద్భుతంబె సిరిభార్యయగుటచే
జిరతస్నేహితుడైన యాకుచేలునిబ్రోచుటద్భుతంబె వీరినందరిరక్షింపవిం
తగాదు-మూర్ఖుడనువృద్ధుడనునాకుము క్తినిమ్ము ॥౨౫॥ అవనియాకాశంబు
నాటకోటలునీకు యుగమొక్క-రాత్రియైరొప్పనీకు । నొక్కొకయుగచ
ర్యయొక్కొకనాటకంబై శోచుపజలాటలాడువారు । తన్నాటకమునకు
దాతయైవిలసిల్లుసూత్రధారుడవయ్యుజోద్యముగను । జాతినీతియున్గింక జా
వుపుట్టుక పెక్కు-వాదభేదముబెట్టివనుధనంత- లీలనాడించుచుంటివిచాలనీ
వు- నెపుడుమోదంబుతోనుంటివెరుగనట్లు॥ ప్ర॥ ౨౬॥ మహినిజీవులలోన
మానవజాతికేజ్ఞానమెక్కు-డునీయగల్గినావు । ఆబుద్ధిచిత్తంబులమితమైత్రత
నుండు టరుదుగాజేసినావందుచేత । బ్రత్యక్షమునవేరు భావమందునవేరు
గానుండుటదిగాకకలియుగమున । మిధ్యసంపదయంచు మిగులబుద్ధినెరింగి
మనసువేరగుటచేమరచిపోయి- నీవునేనను భేదములెంచినరులు-మోసపో
వుచునున్నారుమూర్ఖులగుచు॥ ప్ర॥ ౨౭॥ పరికింపజ్ఞానసంపన్ను లేకదు పెద్ద కు
లముపెద్దననేమిగొప్పలేదు । బుద్ధినీమర్మంబుపొల్పొందగ్రహించి మన
సుబుద్ధులురెండుమైత్రిజేసి । సచ్చిదానందుడై సర్వభూతదయాళు డగునాత
డెంతటియధముడైన । దేవసముగవానిసేవచేసినమంచి పదవినొందుదుర
య్యప్రజలుభువిని- గానసటువంటిమహనీయుఘనతబొగడ-జాలుటకునాకు
శక్యమే బాలకుడను॥ ప్ర॥ నీవిచ్చుబుద్ధిచేనిన్నెరింగియుజిత్తమాబుద్ధితోమైత్రి
నందజేసి । నట్లయినవారికినంతయు జేకూరుగానిచోనిన్నెరుగానలేరు । నీదివ్య
తేజంబునేర్పుతో గానకదుఃఖవార్ధినుండితొలగలేరు । సర్వభూతములందు
సమభావముంచుటే మోక్షమార్గమునకు మొదటిమెట్టు- యవియునీకృపలే
కున్నలఘుతరము- లందుచేనీదుపదసేవలదుగుమెట్టు ॥ ప్ర॥ ౨౮॥ మోక్ష
మార్గమునకపేక్షజెందినవాడుసంసారములబాసిచనగవలెనె । యన్నపానా
దులనున్న జేసుకపోయి యడవినాకులదినియలయవలెనె । తనువునుబోషింప
తప్పనిమదిరోసి పెనుమిాసగడ్డముల్ పెంచవలెనె । యడవినుండకమోక్షమం
దజాలమటంచుతలిదండ్రులేడ్వంగదరలవలెనె- ఔరయేమందునీలాటియ
ల్పమతుల- నవనినినుజూడనివియన్నియడ్డమౌన ॥ ప్ర॥ హంకారమనుభా

ర్యనంటంగరాదంచు జెప్పిరింకొకరీతి జెప్పలేదు। మోహపాశంబను ముద్దుపు
త్రునడంచవలెనంచు దెల్పిరీవరుసగాదు। కామంబు దూరానగట్టుమనిరిగాని
సుఖలసంపద పీకుమనగలేదు। నిశ్చలభావంబు నిల్పు జేయుమటంచు జెప్పిరడ
వినుండజెప్పలేదు- యంతరార్థంబు తెలియకీయవనిజనులు- విపినభీతివేదాం
తంబు వెట్టియంద్రు॥ ప్ర॥౩౨॥ జనకభూపతికన్న ఘనులెవ్వరద్వైత మునినాత
డారణ్యమునకు జనెనె। యాశుచేలునికన్న నధికులింకెవరాత డాలుబిడ్డల
బాసియడవిజనెనె। యాబృహస్పతియునాడాలికై పోరాడలేదె యాతడుజ్ఞా
నికాడె తెలుప। నావశిష్టునికైన నాలుబిడ్డలు లేరె గౌతమునకు భార్యగలుగలేదె
అట్టిపురుషులెల్ల సంసారులవరెమున్ను- వారివైరాగ్యమున కేమువన్నె తగ్గె॥
అడవిలోపలికేగి యాకుదుంపలుమెక్కుటాత్మద్రోహమెగాని యధికమెద్ది।
భార్యాపుత్రుల దుఃఖపాత్రులుగా జేసి యఘములొందుటె కాని యధికమెద్ది।
మీసగడ్డాల్పెంచి మిగుల భూతిని బూసి నందు చేశ్రమగాని యధికమెద్ది। సక
లనాపదవీసీ సన్యాసివైయుండుటాత్మహింసయెకాని యధికమెద్ది। మనసు
బుద్ధులగల్పి నీమహిమ దెలిసి। నట్టిమహనీయులకు సివియవసరంబె ॥ ౩౩
అస్యకాంతలమీద నాసవీడినజాలు నటయోగివైభూమినలరినట్లు। పరవి
త్తములమీద భ్రాంతిమానితె చాలు। పరమాత్మదర్శనం బరసినట్లు। జీవ
హింసలనేమి జేయకుండినజాలు। సకలయోగంబులు సలిపినట్లు। ఒరులి
చ్ఛదరివ్యాసకోర్చియుండినజాలు- సకలశాస్త్రములెల్ల జదివినట్లు- ఆశపడ
నాశిసరజాలు నలఘుమహిమ- గాంచి సంసారవారధిగడచినట్లు॥ ప్ర॥౩౪॥ స
త్కులంబున గొప్పసంస్థానమందున వెలసినాననివిర్రవీగరాదు। బుద్ధినెక్క
డుగాని పెద్దనక్కడుగాదు గుణముముఖ్యముగాని కులముగాదు। జ్ఞానులే
మోక్షంబుపూననర్హులుగాని వారిసంతతికెట్లువలనుపడును। కొలువున్న వా
రికే ఫలముసిత్తురుగాని వారిబిడ్డలకెట్లువచ్చునయ్య। గాన బెద్దలకీర్తిచే గౌర
వంబు- తానుగుణహీనుడై యెట్లుబూనగలడు ॥ ప్ర॥౩౫॥ గుణమెట్టిదైయు
న్నకులమెకారణమన్న నుపమానమెరిగింతు గృపనువినుడు। మధురంబుగు
ణమాటమహనీయులయినను జాతఫలంబున బ్రీతిజూపి యవనిడించక దా
నికమితగౌరవమిచ్చి నిజమందిరంబున నిలుపుకొనరె। జాతిహీనంబయ్యు
ఖ్యాతిమధురంబయిన గౌరవంబునుదోయగలుగువారె- గాన గుణగౌరవ
ముగల్గు హీనజాతు- డైననాతడెకడు పెద్దయవనిలోన॥ ప్ర॥౩౬॥ అతిమధుర

సప్పూరమైనమామిడిపండులోనబుట్టియుదీపిలోననాని తల్లితీరునదాను దం
డిగౌరవమందు చుండెనే సూకుంకయుర్విలోన కడుఘనంబగుదానికడుపు
నబుట్టిన విమబుద్ధియుగుటచే వెలిగనుంచి పాపియంచెరుగకే బాలురతిం
దుకో యని పెంటపాల్జేతురవనిజనులు- తల్లిగుణవంతురాలని తనయుకించు
కంతగౌరవమియ్యంగగల్గినారె॥ప్ర ॥32॥ అంబుజాతంబులౌనాళువచిప్పల
జాతులల్పముగాదెజగతిలోన నెవ్వరేనియువానికెలమిగౌరవమియ్యబూ
నువారెదానిపుత్రనమితి నంతకన్నునీచమనుచుజూడకవాని గౌరవింపగ
దరికిరారుకాని యట్టిచిప్పలలోననవతరించినయాణిముత్యాలరారాజము
ఖ్యులెల్ల- మిగులనంతోషమొందుచుమెడనుదాల్చి- గొప్పసేయరెతేజంపు
గుణములనుప్ర॥ వేదపఠనచేయువిప్రోత్తముండైన నరణములనొసరించురా
జన్యమైన వాణిజ్యవృత్తిచేవరలువైశ్యుండైనన్గోణీతలమునున్నశూద్రుడైన
చాకలిమంగలిజాలారివాడైన భూతఘాతకుడాకిరాతుడైన గోవులఖం
డించికొంకకభక్షించుమాదిగవాడైనమాలమైన నేర్చిసుజ్ఞానియైనన్నుసిద్ధ
తోడ-బొగడునాతడెనిహపరంబులకుఘనుడు॥ప్ర॥3౯॥ తనువశాశ్వతమని
తలచియునేరనిగతిమోహవశులయ్యుగలియుగమున పక్షుపుసాక్ష్యంబుబ
ల్కుచునొకకొంతబీదలకొంపలబీకికొంత నెరుగనియబలలకేజంటులైకొం
త కోర్టుఖర్చులటంచుగుంజికొంత లాహిరుననికొంతలంచంబటనికొంత న
ప్పిచ్చివడ్డీయటంచుగొంత- నోరులేనట్టిభీరులనొవ్వజేసి- ధనమునార్జింత్రు న
రులుసద్గతినివిడిచి॥ప్ర॥౪౦॥ అంగడిభక్ష్యంబులంవాడుయీగలచందానవిత్త
మునంగ్రహించి తినుటకొప్పకతేనెతెట్టుగట్టిసకీట కములసామ్యములోభి
కడుపుకైన తినలేక కాసైనతీరుగాదానంబు జేయజాలకదానిజేర్చిచేర్చి
దాచియీగలుతేనెధారుణీజనముల కర్పించుగతిదానకర్ణులైన- వారికిడితు
దిదానిచేవచ్చినట్టి- పాపమునుమూటగొనిపోవుభద్రముగను॥ప్ర॥ ధనవం
నకుగొప్పధర్మముండినగల్గు గుణవంతునకుశాంతముననుగలుగు ధర్మాత్ము
నకుభూతదయవల్లగల్గునుజ్ఞానికినిపాపకాంక్షబూనగల్గు హరిదాసులకునెల్ల
హరిభక్తిచేగల్గు పండితులకుసద్ఘణితిగల్గు నుత్తమునకుసద్భక్తిశాంతు
లగల్గు సామాన్యునకుగోపశాంతిగల్గు-ప్రజలక్షేమములు యభూపతికిగల్గు
సత్యహీనులులేకభూసతికిగలుగు॥ప్ర॥౪౨॥ నీవుదెల్పినయట్టినీతిదెల్పితిగాని
చెప్పినట్లులనేనుజేయలేను తరుచుధర్మముచేయధనవంతుడనుగానుకావు

మోహంబులగట్టలేను। జీవహింసల నేమి చేయకుండగలేను అష్టాంగయోగములరయలేను। గురుతుగానినుజూపుగురునిజేరగలేను పుణ్యభూములకెల్ల బోవలేను- ఏమనీవాడనంటినీయిష్టమైన-గతినిజేయుముకర్మకేకర్తగాను॥ పందికిబుష్పాలపక్క- వేసినయట్లు పులికినీతులుదెల్పబోయినట్లు।ప్రాణమూడినవానిబఱితిమాలుకొనినట్లు ఖరమునకునుపాటగరపినట్లు। నభకువెంగలిచేరిసబబుగోరినయట్లు గగనమంతయుగప్పగడగినట్లు। నాకలివిడువానికాకారమిడినట్లు గ్రుడ్డికినద్దంబుగూర్చినట్లు- సార్థకముగానరామనీస్మరణలేనిహీనమానిసికిక్షీతిహితవుగాదు॥ప్ర॥ ౨౪॥ పాదహీనునికేలపాదరక్షలజోడు నాసికంబునుశేకనత్తదేల। వన్నెగుల్కెరుమాలువానరంబునకేల పసిడిపంజరముఘూకముకేల। విధవముండలకేలవిలువైనగాజులు కన్నగానికినీతిగరుణలేల। యహికినమృతమిచ్చియాదరింపగనేల పణ్యాంగనకుపతిభక్తియేల- సత్యముదువీడినిన్నెప్డుజాలగొలువ- నట్టిపాపిష్టులకుమోక్షమనగనేల॥ప్ర॥౨౫॥ బీదసాదలనేరుపేరైనదలపరు సిరిగల్గువారినాశీర్వదింత్రు। సాధుసజ్జనవాక్కు-నరకుసేయగలేరు వదరుబోతులమాటవన్నెగాంత్రు। సత్యశీలునిజూచిచావ స్తమందురు నమయానుకూలునినన్నుతింత్రు। వేదాంతులనుగన్నశాస్త్రివారనెదరు జ్ఞానశూన్యులమంచిఘనులటందు- రౌరయేమందునీలాటియల్పమతుల - కలవియేనిన్నుజూడంగనబ్జనాభ॥ప్ర॥౨౬॥ తమహీనవశకేరుతాముజింతింపరు పరులదీనతజూచిపరిహసింత్రు। తమదుష్టచేష్టలదప్పెన్నరెవ్వరు పెరవారినడతకుబేరుపెట్టు। తమస్త్రీలరంకులదప్పెన్నరెవ్వారు పరకాంతరంకోర్వబడరుచాల। కన్నతల్లియవస్థగనుగొనరెవ్వరు భార్యకుబానిసబంటులగుదు- రౌరయేమందుధర్మమీయరులకొదిగి- కలియుగముబాసిడాగెనోకాననముల॥ప్ర॥౨౭॥ బుద్ధ్యప్రాయమహాబాంధులకైయిట్లు న్యాయముమారడిబుచ్చినకువనేల। మలినంపుతోలెమ్ముకలుమాంసఖండముల్ బేర్చిలునరములుప్రోవుకేసి। గూర్చిరోగంబులకూటమట్లుగజేసి దినగండమునుబెట్టిదిష్టిబొమ్మ। గతినుంచిప్రాణముల్ గదలిపోయినవెన్క- జనుకహితముగొల్పిజామునేవు। నైననుంచకకొనిపోయియగ్నిపాలుజేయుచిమ్మితమగుడ్డినిస్నేహమేల॥ ప్ర॥ ౨౮ ॥ అన్నదమ్ములుతండ్రియాలుబిడ్డలుమాతలత్తమామలుబావలమరియున్న। తనజీవముండినందాకగౌరవముంతురంత్యకాలంబునందడ్డపడరు। కాలుదూతలువచ్చికల్పటంబై

లాగ జాలితో వదలింపజాలరేరు। కంటనీర్వెట్టుటే కాని వెంబడిరారు నొక్కటై
ననిమిషంబునుండనీరు- గాననిటువంటిచుట్టాలఘనత సేయ- సార్థకముగా
నరాదు నీస్మరణకన్న ॥ప్ర॥౪౯॥ అగ్నితోడ నెఘామమంతరించినయట్లు నె
లమినీతో జీవుడిల్లువెడలు। తేజస్సమాకృతిదివికేగ నవునీవు నినుజూడ కా జీవి
తనకుగల్గు। కర్మ్మ ననుభవింపగదలి కాలుని యొద్ది కెదురుగా భటులు దేనేగు
దెంచి। యతిభయంకరమైనయమ సదనంబు జూచి దండికింకరిదండధరులగాం
చి- యేమిసేయునో నన్న ని యెంచుకొనుచు- గడగడవడంకి నిలుచునా కాలు
నెదుట॥ప్ర॥౫౦॥ కింకరుల్ గొంపోవ బింకంబునయముందు చిత్రగుప్తునిదాను
చేరబిలిచి। యీజీవి పాపంబులెంచుమనా యని పల్క నంతకాతాదీపియరసి
వీడు। సభలోన బక్షంపుసాక్ష్యమిచ్చినవాడు గాన వీనికిశిక్ష కాలుచున్న। ఉ
క్కు స్తంభమునందు రెక్కలొరయగట్ట వలెనని తెల్పంగ వణకి జీవు- డదలి మొ
ర వెట్టగా నెవ్వడాదరించు- ముందు నీసేవకుడైనమాడదింత॥ప్ర॥ యముని
జూచియు జీవి యమ్ యె యల్ టీ ప్యాసు నొందినానని పల్కు నూరకున్న।
మేటిభూస్థితిగల్గు కోటీశ్వరుడనేనటంచు బల్కనతడాగువాడె। బలిమిజట్టీల
నేకులజయించితినన్న వెంగంది పొమ్మంచువిడచువాడె। కల్కటెర్ పనిచేసి
ఘనతజెందితినన్న మర్యాదలిడిశిక్షమానువాడె। కానీనీగొప్పలిహమునగా
ని పరమునందు నీభక్తి లేకెవ్వడధికుడౌను॥ప్ర॥౫౨॥ దండనాయకుడట్లు దం
డింపజీవుని తలిదండ్రులడ్డంబుసగులు వారి శమనపురీశుడు శాసించు బాము
ల బోదోలజుట్టాలుపూనువారె। మహిమ వాహనుడట్లు మానక శిక్షింప గా
జీవి గావంగగలరె సఖులు। ఆగ్రహంబున గాలుడటులలగొట్టగ జీవు నన్న
దమ్ములువచ్చియాపగలరె- ముందు నీభక్తుడై యుండి మోదమలర- బుణ్యా
మొనరింప నదిమాన్పబూనుగాదె॥ప్ర॥౫౩॥ అంతకుండా జీవునఘము లెల్లను
మూడు భాగంబులుగదానుపంపుజేసి। యందొక్కపాలు దానక్క డేహిం
సించి గర్భమందొక పాలుగడుపమనియు। నరగమూతవపాలుజననమొందిన
వెన్క ననుభవింపుమటంచు నతనికర్మ్మ। మున నైనమార్జాలమూషికాదులన
ర జాతులలోనొక్క జాతిగర్భ- మందు బుట్టుము పొమ్మనన షలుకొనుచు- జీ
వుడాజాతిగర్భాన జేరునపుడు॥ ప్ర॥౫౪॥ చచ్చిపోయినవారి సంవత్సరీకము జే
యంగవలెనంచు జేయువనిజలు। మృతులైనవారలేగతినందుచుండిరి ప్పుడదె
ట్టులీభక్తి బొందగలరు। ఎందునుండినగాని యేడాదికొకపూట విందుచేసిన

దృప్తినొందువారె। తినభోజనముబెట్టధనమేరికినిలేదె యుండియుబస్తుంట
యుచితమానె- గానసంశయమ్యెనోకమలనాభ- తేటగాదెల్పిబ్రోవు
మోదివ్యరూప॥ ప్ర॥ అవనిలో శ్రీరామనవమికిరఘురాము పెండ్లిండ్లుసేయు
చేప్రీతిజనులు। అందునదశరథనందనుపై బ్రేమ వెల్లడించుటకాకయుల్లము
లర। నందుచుండెనె పెండ్లినారామచంద్రుండు నూహింపనాతడీయుగముగ
లడా। కల్గిననేటేటగావలెనే పెండ్లి యటులనెతలిదండ్రులాబ్దికములు-గడపు
వారలుపితరులగౌరవంబు-జేయుటనుమించిఫలమొందుజెంద లేరు॥ ప్ర॥౫౭
చండాలునాహరిశ్చంద్రుండుగొల్వడే పలికిబొంకినమహాపాపమంచు। నర్థికో
రికలివ్వకఘుమునొందనటంచు నొరులకై శిబిదేహమొలుచుకొనడా। యిచ్చి
లేదనుకంటెనెచ్చుపాపములేద టనిబలిపాతాళమందలేదా। పాపభీతినిగాదె
ప్రభువులావీరంత పడరానికష్టముల్ బడసినారు- గానబాతకమనెంతఘన
తరంపునరకమైయుండవచ్చునోయరసిచూడ ॥ప్ర॥౫౮॥ పుట్టినప్పటినుండి
పుణ్యమేమెరుగనే జెనటిపాపములెన్నొ చేసినాడ। నన్యకాంతలపైననాన
మానకపోతి బరవిత్తమునకాశపడుచునుంటి। నన్భృతంబులకెల్లనాలయంబై
యుంటి నొరులకుమేల్జేయుటొర్వనైతి। కామశాస్త్రంబెల్లగాలించితినిగాని
భాగవతముచేతబట్టనైతి- నొరనేజేసియున్నదియధమవృత్తి-గానమన్నించి
నన్నేలుకంజనేత్ర॥ ప్ర॥౫౯॥ తల్లిగర్భమునుండితర్లివచ్చినదాది నెన్నియో
పాపంబులెరుగకేను। జేసినంతొషాన జెన్నొందుచుంటినే నిపుడునీభక్తులీ
యెడను దెల్ప। గడుభీతిచేమేనుగంపమొందెనుదాని దొలుమార్గమునాకు
దోచలేదు। నీపాదయుగళమేనిష్టతో బూజింతు గాపాడునీకన్నగర్త లెవరు
గాననీచాటుజేరితిగరుణతోడ- బ్రోచియికమీదబాపంబు బూననీకు॥ ప్ర॥
ఆశించువారికిహానిజేయుటకంటె విషపానమునబ్రాణివిడుటమేలు। యితర
చెల్లెలవిత్తమపహరించుటకంటె మేటినిప్పులపొర్లుపుడంగమేలు। బలిమిచే
బరకాంతబట్టజూచుటకంటె ననలునకాహుతియగుటమేలు। కడుపునకై
దొంగకార్యమూనుటకంటె నింటింటదాతిర్పమెత్తమేలు- వసుమతీనాధనీ
భక్తవరులజూచి-నిందజేసెడిపనికంటెనిహతిమేలు॥ ప్ర॥౬౦॥ దుష్టవర్తనుల
కు దొడ్డయణకుపమొందు నసమర్థునకునాగ్రహంబుమొందు। ధనహీనునకు
మొందుధారుణిగోరికల్ గుణహీనునకువైరగుణముమొందు। ధర్మశూన్యున
కెందుదండినిష్ఠలుమొందు ధర్మాత్మునకుదరిద్రంబుమొందు। అతిజారిణీస్త్రీల

శాచారములు మెండు పరమపావనలకాపదలు మెండు- ధర్మమిీరీతినుండ నీధరణిలోన- గానభయమ్మూయెనను గావబూనుమయ్య॥ప్ర॥ కొలువులో బాంచాలికోకలొల్చెడివేళ హా కృష్ణ యనని చ్చితకయంబు|మకరి చేజిక్కి సామజముగీపెట్టంగ మకరిదున్ముంచిగజంబు మనిచినావు । పరమాత్ముడేడంచు బ్రహ్లాదునిండంబ్రిడి గొట్టస్తంభంబునబుట్టినావు। శరణంచునావిభీషణుడన్న మాతాన లంక నేలించవేశంక లేక - చిన్ననుండియు నీసేవజేయునన్ను- వీరి వలెనీవురక్షింపవీలులేదె॥ప్ర॥౬౨॥ నిర్మలానందనానిశ్చయంబెరిగింతు కలి మాయలోజిక్కి కట్టుపడను। నీదాసముఖ్యులేనిజబంధువులునాకు నీనతిరో తల్లినీవెతండ్రి। నీచక్రమేమాకునిజబావాబలమాను నీచరిత్రలుగురుల్ నీర జాక్ష। నీనామమంత్రమేనిత్యసంపదనాకు నీభక్తబృందమేనిజసఖాళి। యన్న నీరీతిగంకణముమరగట్టి- నాడగావుననుగృపజూడవలయు॥ప్ర॥౬౩॥ నీసేవ కర్త్వమేనిత్యసంపాదన నీనామమంత్రమేనిత్యభుక్తి । నీకీర్తనలుమాకునిజ మైనభూషణాల్నీపూజలేమాకునిత్యపదవి। నీపాదతీర్థమె మేటియౌషధమ్మా ను నీప్రసాదమెమాకునిత్యవిందు। నీలీలలేమాకునిత్యసంభాషణ నీచరిత్రలు మాకునిత్యకథలు- పరమభక్తులెమాకెందుబ్రాణసఖులు- ధర్మమేతల్లినీ వెమాతండ్రిసుమ్ము॥ప్ర॥౬౪॥ జిహ్వతో నినునుతిసేయగల్గినజాలు వమృతం బుమానోటికందినట్లు। చేతులనినుబూజచేయగల్గినజాలువిలువైనముగుగు లు వేసినట్లు। శ్రోత్రముల్నీకథల్సోకినంత నెచాలునాణిముత్యములజోడమరి ట్లు। మస్తకముపంచిమొక్కినమణికిరీట| మొదవినట్లెంతుమ్రనీదాసముఖ్యు లెల్ల॥ప్ర॥౬౫॥ కాశికిబోనేలకడగండ్లుపడనేల కాశినాథుడవీవుగావెతలప గడుభద్రముగబట్టిగంగదెచ్చుటదేల నాగంగ యేనదులయ్యెగాదె। ఆకాశి కొక్కమారరిగినంతనెఘనకలుషరాసులునీటగలియునందు రొక్కమారు గపాపమూరకపరువెత్తి నను కాశిలోనున్న వరులుమాకు । పూజనీయులెనే ల్పులేవుడమిమీద। పాపమెరుగరెయిడుములబడయబోరె ॥ప్ర॥ ౬౬ ॥ కర్మచేతనుగాదెగల్గుచుండెనుజన్మ కర్మహీనులకదిగలుగగలదె । దుష్క ర్మచేగాదెదొడ్డయాపదలడ్డ మౌనుఆయుష్కాలమల్పమౌను । కాశిలోన ట్టిదుష్కర్మసల్పినగాని గంగస్నానంబుచేగదలిపోవు ననివచింతురుగానన చటిమానవులంత సత్కర్మలనిచెప్పసందియంబె। యట్టివారలుయిడుమ్ము లుగట్టువడక। ధర్మరీతినినూరేండ్లుదనరువారె॥ప్ర॥౬౭॥ తిరుపతిస్థలమం

ముదురుగా నెలకొన్న వేంకటేశ్వరుడవీవే తలంప వసుధలో శ్రీకాంచివరద రాజవనీవు గావె యోచింపంగ గమలనాభ విశ్వంబులో గాశివిశ్వేశ్వరుని పేర వరలెదవీవె శ్రీవాసుదేవ । ధ్యానమడచునంచు వాసికెక్కిన కాశి గంగ నీపాదముల గడగలేదె । యఖిలభూతాంతరజ్యోతివగుదువీవె - తెలియగ గిరి యండరాలకై వెదుకనేల ॥ ప్ర ॥ ౧౮ ॥ తెలపజుక్కలు పెక్కులలరుచుండుటకంటె జాబిల్లి యొక్కటె చాలుసుమ్ము । గాజురాలొకవేయి గల్గియుండుటకంటె చంద్రఘలంబొండు చాలుసుమ్ము । గుణహీనులగుపుత్రకోటిగల్గుటకంటె సద్గుణుండొక్కడైన జాలుసుమ్ము । సబబుమాలిన పల్కు చాల బల్కుటకంటె సత్యవాక్కొక్కటె చాలుసుమ్ము । తీర్థయాత్రలు వేసారి తిరుగుటకంటె భక్తి నొకచోట నిను గొల్వ ముక్తిసుమ్ము ॥ ప్ర ॥ ౧౯ ॥ రాజేంద్రుడైన యొక్క రాత్రినాటకమందు దనరెడి యావేషధారికన్న । నుర్విలో నే బెద్దయుద్యోగమున నుంటి ననిగర్వపడు వారి యధికమేమి । యొప్పదేండ్లుద్యోగమును జేయునీతండు నొకరాత్రి భూపుడై యొప్పనతడు । అంతదాకను వారలెంత కల్మషులైన మర్యాదజనులీయమానకుండ్రి - నరగనాపైన బిల్చిన బల్కకుండ్రి - గాన శాశ్వత మర్యాదబూనవలయు ॥ ప్ర ॥ ౨౦ ॥ ఉదరపోషణకునై యొరుల గొల్చుచునుంటి గాన నాపై నీవు గరుణ విడకు । దారపుత్రాదులందరిని బోషింపనే జేయుతప్పుల లెక్క సేయవలదు । అవివేకమునను నే నార్జించుపాపముల్బాటిసేయుచు నన్ను బగతుడనకు । కామమోహములచే గాంతల గూడినా నని నీవు నాపైన నలుగ వలదు - మంచిమార్గాన నడిపించి మరియు నన్ను జేరిరక్షించు మొరుల చేజిక్క నీకు ॥ ప్ర ౨౧ ॥ ధనధాన్యములనిచ్చి దనుపనందునగదా హీనమానిసిసేవ బూనవలసె నిజగేహములనిచ్చి నిలుపనందునగదా యొరుల పంచలక్రింద నుండవలసె మాచి శ్రీవనుమమ్ము నుంచనందునకదా పలునిందలొరులచే బడగవలసె దుష్టసంసారాన ద్రోచినందునగదా పరులకు చేజావవలసివచ్చె నిట్టి యధమాధమునిజేయ నేమితప్పు । జేసితినొ గానియిక దయజిమ్ముమయ్య ॥ అవని మెప్పులకై నయాచారమొనరింప బ్రజ్ఞకై నను నీదు వ్రతము దలప పరులు మెచ్చుటకై నభజన సేయగ నోప పట్టివర్ధనమైన బెట్ట దలప । దాతకు దయ బుట్టదరుచు జెప్పగ నోప సమయానుకూలంబు జరుపదలప । బలిమి యాత్రి స్థానములకు బోవగనోప కంఠతాళము మేయగా దలంప - నిష్ఠతోచిత్తమున నిన్ను నిలువుజేసి మానసంబున బూజింతు మానకేను ॥ ప్ర ౨౩ ॥ నేను బీదనటం

చూపించినవ్వన నేమి పిరికివాడనటన్ను ప్రేలితేమి ధర్మపాలనలేకదరుచుట్టిననేమి దుష్టభావంబునందూరనేమి యసమర్థుడనినన్ను హాస్యమాడిననేమి పుట్టుగావంకలబెట్టనేమి బలిమికోపంబునబట్టికొట్టిననేమి హీనబుద్ధినిగిడుబూననేమి ధర్మమే తల్లినీవె నాతండ్రివయ్య! చేరిరక్షింపప్రజలేమిచెరపగలరు నావంటిభక్తులునరయనసేకులు గలిగియుం దురునీకుగామజనక పెక్కుదాసులలో నబక్కదాసుడనేను నీయిష్టములుదీర్పనేర్పలేదు। పన్నగురులోనేనుపనికిమాలినవాడ ననుచునాపైననీవలుగవలదు బంటుజాలముజూచిబహుసంతసంబంది మరచిపోకుమునన్ను మనుజసింహ। నేననీసేవనిష్టతో నేరపుటోకళా- కాసిరెగొండునాచేతగాదుసుమ్ము॥ప్ర॥౭౫॥ నరసింహ నీకు నేనాశ్రితచేయంగ ప్రీతిఫలంబీవేమి పోథతనము। ఎంతవేడినగానిపంతమానీవిట్టులెగతాళిగాజూచియేగుచుంటి। వింక నేనూర్వనీవిభుడునన్నేమైన జేయబూనినజేయుసిద్ధమైతి। సత్వరంబుననిమ్ము చాలకోపిసినేన టంచెరుంగుముకయ్యమాటనిజము- జోకతో నాకుగోపంబురాకమును పె- చేరిరక్షించినక్కటికజెందుమయ్య॥ప్ర॥౭౬॥ ఎంతవేడినగానియెరుగిసట్టులనన్ను గావడపదియేమికారణంబు। ధనధాన్యములనిచ్చితనుపమంటినెనన్ను భూమిలేలింపంగబోగడినానె। కనకమాయుమటంచుగిష్టముల్వెట్టినా డనె బాహుబలశక్తులడిగినానె। గజతురంగిములెక్కగానలెనంటినె కొమరొప్పసంపదల్ గోరినానె ఇప్పుడేగోరునదినీకునొప్పగాదు- చయ్యనసంగుమోక్షమేచాలునాకు॥ప్ర నరసింహానీవేలనన్ను రక్షింపవు కారణంబెరిగించుకమలనాథ। కనకాంబరా నాకుగనులగన్పడవేమి పలుమారునినుబిల్వబలుకవేమి। పక్షివాహననాతో బల్కనినీకేమి యపకీర్తి వాటిల్లునబ్జనేత్ర। దర్శనంబొకమారుదాసునకిచ్చినంతనీదుతేజంబుదప్పగలదె- యేలదాగితివిప్పుడెయ్యెడనుగలవు- నన్ను రక్షింపకిటుసేయన్యాయమానె॥ప్ర॥౭౭॥ మునిజనార్చితనాకుముక్తినీయగలేక సింహమైయడవులజేరినావె। శేషశయననన్ను జేపట్టవలెనంచు సూకరమై భూమిజొచ్చినావె। చక్రిపాణీనన్ను సాకజాలక కూర్మమై మేరుగిరిక్రిందనణగినావె। యెందునుంటివినీవిప్పుడిందుమాని- నన్ను రక్షింపకుండుటన్యాయమగునె॥ప్ర॥౭౮॥ పాలకడలిదరిచ్చుపద్ధతులనుజెప్పి నంతమాత్రముకీర్తినందలేదు। యజనురాదులకప్పుడమృతముబంచినా వంతమాత్రమెకీర్తినందలేదు। మోహినివెశివునోహితుగాజేసి నంతమాత్రమెకీర్తినందలేదు

భస్మాసురుని గాల్చి పార్వతీశుని బ్రోచి నంతమాత్రమె కీర్తి నందలేదు. అల్పు
డనుకూర్మి ననుమనుష్యాధముడను-నై ననుబ్రోచి సత్కీర్తి నందుమిపుడు॥
అతిభక్తితో నిన్ను బ్రతిమాలుకొనుచున్న జాలినొందవదేమి జలజనయన। న
ల్లరాతికిగూడ నధికమైనటువంటి కఠినచిత్తము నీది కమలనాథ। పాషాణమును
తోమ పల్చనై పోవదె యంతకు నీచిత్తమధికమయ్యె। విషసర్పమునకైన విశ్వా
సముండంగ జేయవచ్చును మిా సింహరూప- అంతకెక్కుడు మనసు నీదంచు
దోచె- నెట్లు నిన్ గొల్చి కడ తేర నేమి సేతు॥ ప్ర॥ ౯॥ వనమృగంబును నైన నవశ
పర్చుకోవచ్చు దాని క్రూరత బారదోలవచ్చు। భువని నెంతటి దుష్టునైన జేరగ
జీరి చిత్తంబు నీకుగా జేయవచ్చు। నరజాతుడవుగాక మృగజాతుడవుగాక నర
మృగరూపివైనందు చేత। నిన్ను సాధింపగ నేర్పు చాలక పోయె గానిచో నిన్నం
తలోన గెలుతు- నింక నినుదృప్తిసేయనేనేరనయ్య- నీ వెకృపతో డనన్నేలు నీ
లవర్ణ॥ ప్ర॥ ఆడితప్పెడి మహా అన్యాయుడవు నీవు నిన్నెట్లు నమ్ముదో నీరజాక్ష। కు
రుపాండవులు మున్ను ధరణికై కలహింప పాణినాయుధమేను బట్టననుచు। ప్ర
తినబట్టియు భీష్మపౌరుషంబునకోర్వజాలక పట్టవే చక్రమపుడు। అమరాసుర
లకప్పుడమృతము సమభాగములుగ బంచెదనని మోసగించి- యసురులకును
ధబంచ కేయరిగినావు- గాన నుస్థిరముగ నన్ను గావుమయ్య॥ ప్ర॥ నరసింహ ని
న్నునే మరిమరి బిలిచిన మోముజూపవదేమి మోటుదనము। నరమృగాకార
నే మొర వెట్టుకొనుచున్న దరిజేరవది యేమి దండితనము। కేసరిముఖ నీకు దోసి
లొగ్గి నగాని మాటాడవది యేమి బింకము మంకుతనము। దానవాంతక నీకు దాసుండ
నై పిల్వ పేర్మి బల్కవదేమి పిరికితనము- కోర్కెలీకున్న నీదేమి గొప్పతనము
ముక్తి నాకీయవది యేమి మొండితనము॥ ప్ర॥ ౧౨॥ కాచి నిన్నెటులైన గండ్లజూ
చెదమన్న విహగవాహనమెక్కి వెళ్లెదీవు। కలపటంబై నిన్ను గట్టివేయుదమ
న్న నురగశయానుడై యుండుదీవు। దండెత్తి నేనిన్ను దండింతునంటినా కర
మునజక్రంబు గలదు నీకు। మాయచేత నిన్ను మరి గెల్తునంటినా ఆమాయ
నీవల్ల నవతరించె। నిట్టివాడవు నిన్ను నే నెట్లు జూతు- గాన గరుణించి నన్నేలు
కమలనాథ॥ ప్ర॥ ౧౩॥ నన్ను బోషించునున్న తులు నీకడ లేవె ఉండియూరక
యుండ మొండితనమె। హస్తిరక్షక నీ సమస్తకుటుంబు కొదువ బెట్టియు
నాకు గూర్పరాదె। ఖగవాహనుడ నీదు కర్ణభూషణములు తెగనమ్మి నాకిచ్చి
తిరుగరాదె। సర్పశయన నీదు శంఖచక్రంబులు వెలబెట్టి నాకిచ్చి వెడలరాదె।

చేతగాకుంటెమాతల్లిసిరికిజెప్పి- బ్రోవుమనరాదెబిడ్డలబోల్పువిరార॥ ప్ర॥
ఇట్టివాడవటంచు నెరుగకేనిన్నాళ్లు సేవచేయుచునుంటి శేషశయన। యెవ్వ
డునీమేతనెరుగడా ఖగరాజు పాములభక్షించిబ్రదుకుచుండు। నెంచునీచేతి
పానెరుగడా శేషుండు వాయువెభక్షించివరలుచుండు। నింటభోజనమునీవా
రుగవుగదభక్తకోటివిందులుసేయగుడుచుచుందు। విదిగాకనీభార్యయింటిం
టికరుదెంచి పేరంటకముజేసిపెరుగుచుండు-నిట్టివాడవునన్నెట్లులేలగలవు
పౌరుషంబున్నరక్షించుపద్మనాభ॥ప్ర 87॥ నీభక్తులకుబెట్టనీకుగిట్టకయున్న
సిగ్గులేకొకరింటజేరనేల। ఆశతోనెదురేగియాకుచేలునిచెంగు నవుగలయ
టుకులనములనేల। శబరియెంగిలివద్దుచయ్యనసీకియ్య నేలభక్షించినావెగ్గు
లేక। వటుడవైబలిచక్రవర్తివద్దకునేగి దానమందితివేలతప్పులేక। నీతాతసా
మ్మునిల్వజేసినయట్లు విదురునింటనుదింటివెలితిలేక-తేరతిండికివేవేగజేర
గలవె-యొరులకిదమంటెనీపాలిటమొప్పకున్నె॥ప్ర॥ నీరజేక్షణనిన్ను నిష్ఠురో
క్తులుబల్కి నాననికోపంబునూనవలదు। ధనహీనుడనినిన్నుదరుచుబల్కితి
నని నాపైనరోషంబుజూపవలదు। కల్పటంబైనిన్నుగట్టివైచెదనన్న మాట
కైనాపైనిమమతవిడకు।తలకిరీటంబమ్మిదనుపమన్నందుకుపగబూననాపైని
పాటిగాదు। కష్టములకోర్వలేకనేనిష్ఠురములు। పల్కితినిగానక్షమియింపు
పద్మనాభ॥ప్ర॥౮౯॥సింహదంష్ట్రంబులజేరినముత్యాలు బట్టితీయగవచ్చుబ
లిమిచేత। పెనుత్రాచుపాములబెనగిమంత్రంబునదిన్నగాగరళముదీయవచ్చు
గజతుండములబట్టికడువేడ్క-నుయ్యాల లూగెడిధీమంతులుండవచ్చు।నీమా
యలందృంచినిన్ను వర్ణనసేయ కడుదుర్లభమునుమ్మికలియుగమున। మరి
యునిటువంటిదుస్తరమహిమగల్గు। నిన్నునిందింపనేనెంతనీరజాక్ష ॥ప్ర॥90॥
నరుడొకరింటిలోనద్దెకున్నవిధంబు దేవనిర్మితమైనదేహమందు। జీవుడువా
సంబుజేయుచుండుసుసుమీ యతనికిమితిదీరునంతవరకు। తనకర్మసరిపోవు
తక్షణంబందునీ వాజీవునొకతృటియాగనీవు జీవుడేగినవెన్క చెడుటదేహమె
గాని జీవునకినుమంతచేటులేదు। జీవునకువేరుదేహంబుసిద్ధమౌను।చావుపు
ట్టువులేదుసూజీవికెపుడు ॥ప్ర॥91॥ కర్మాంతమానంతకాలమేనరుడుసు వద్దు
ప్రాణంబన్నవదలబోదు। అంత్యకాలంబునందమితజాగ్రతనున్ననిమిషమైన
నాప్రాణినిలువబోదు।పగయున్నవారినేపగిదిగొట్టగవీలుగల్గుకారణమేమిగ
లుగకుండ।నాతీతిగాజన్మలంతమొందింపగమూలమునకుబుట్టిగాలమృత్యు

పటులజీవులకర్థాంతమందుమిత్తి వరలుచును జేరునేదేని వంకతోడ॥ప్ర॥ 92॥ కేలులోపాములో దీర్ఘసంకటములో మరిడిమహాంకాళిమరిమనాది। మొదలగు వాటినో నదులబావులద్రోచి వందుచేతనో గారణంబుగొల్పి।గట్టబెట్టుచుజీవుగాలుదూతలకొప్పజె ప్పచుండును మృత్యువొప్పగాను।జీవివెళ్ళడుతో నాజేరిచుట్టాలంత బొందపైబడి యేడ్తు రెందరుమడలి।అర్థవానికిశోకమ్ము యిల్లనగలేల। నట్టిజీవునకేద్వనవ్యాగును గాదె ప్ర॥63॥ జీవహింసలనేమిజేయకుండగలేము గానవివ్వేకినరులప్పాన మేలు। సర్వేంద్రియములతో జనము లంబులుబూనిజలచర జాతులజంపజనదు।హింసనేయక నేమనీ విశ్వమున జీవనము జేయుదారి శరమరిలేదు।అందుచేనచరాదులందింద్రియములారు చిత్తబుద్ధులు రెండుస్థిరముగాను।గుణములొకమాడువివిగనుగొనగలేవు। గానవానినిభక్షింపగడగు మేలు॥ప్ర॥94॥భక్షార్థమై నట్టిపశుపక్షిమృగములబట్టిచంపాడినబాతకంబు జెందవేరదటంచు జెప్ప నేర్తురుకొందరటువంటివారాత్మలాత్మలగుచె పాపపుణ్యములేమొబరలోకమదియేమొ నెట్టులుండునొవీగతెరిగినారె। జాలియేపుణ్యపుణ్యమాజాలిలేమియే పాపమగుచుమ్మప్రత్యక్షమందు జగతి జ్ఞానమున్నందుకాజాలిగప్పవరుడు అడవిమృగజాతికన్నతానధికుడెట్లు ॥ప్ర॥ 94 ఇట్టిదుస్తరమడవివెట్లుజాతునునిన్ను కరుణించినీవునాకంటబడుము। సర్వజీవులయందుసమవృత్తితోనుంటె వస్తునిక జెప్పదురార్యవరులు। నీవులేనటువంటితావుగానగరాద టన్నదె ల్పెవరుగావునవనిబుధులు। ఎంతజూచినగానియేమొపాపమొనీదు తెల్విదర్శనమె ప్రాప్తింపదేమి।యింకనెన్నటికైననాకిందిరేశ। నేత్రసాఫల్యముగజూపుసీదు రూపు॥ప్ర॥ వాగభూషణకవినయమొందజెప్పిన పద్యశతంబునుభక్తితోడ।దినదినంబెవరేని దివ్యచిత్తముతోడజదివినగల్గునుసకలశిరులు।సాధుసజ్జనభక్తి సకలధర్మంబులుసు జ్ఞానసంపదలొప్పంపుమీర।కలిగిపాపముద్రోసికలిమాయవెలిజేసినరసింహుకృపచేతవరలగలరు।మిగులసంతోషమునభూమిమెరయగలరు।పరమపదమంత్యమునవారుపడయగలరు॥ప్ర॥౯౭॥ఆదినారాయణానాయమరేంద్రవందితా చక్రపాణిముకుందశరణుశరణు। నరసింహాలక్ష్మీశనాగశయనకామజనకమాధవకృష్ణశరణుశరణు కలికిబుద్ధమురారికలుషరాసులహారిశంబరాంతకసీమశరణుశరణు । కరివిమనిచినదేవుడాశరణుశరణు । సర్వజనపోషకాశరణుశరణు ౯౮। జయజయలక్ష్మీశజయపాపసంహార జయసర్వలోకేశజయతుజయతు। జయజయత్రిగుణాత్మజయసర్వభూతాత్మ జయహీనకలుషాత్మ జయతుజయతు । జయజయదనుజారిజయపాపులకువైరి జయరమాధవశౌరిజయతుజయతు । జయజయనరసింహ జయతుపావననామ జయదశరధరామజయతుజయతు । జయతువైకుంఠపురవాసజయతు జయతు। జయతుఖగరాజవాహనాజయతుజయతు॥ప్ర॥౯౯॥ కాళిందినర్తనకనకాక్షమర్దన మామజంపినదేవమంగళంబు। దనుజభంజనశౌరి ధరణీదేవమురారి మంగళాకరనీకు మంగళంబు। విశ్వనాధముకుందవిష్ణువైకుంఠేశ మహితలక్ష్మీనాధమంగళంబు। కనకకశ్యపుజీల్చికరుణతో ప్రహ్లాదు మనిచిననరసింహమంగళంబు। మహినిబ్రోచెడిమహనీయమంగళంబు। మాకుశుభమిచ్చుగురుదేవమంగళంబు॥ప్ర॥౧౦౦॥

శ్రీలక్ష్మీనారసింహశతకము సర్వంబును

సంపూర్ణము.

ప్రకటన

ఈదిగువ గ్రంథములు మావద్దను దొరుకును.

అంబరీషోపాఖ్యానము — హరికథ వేపూరి మురుకయ్యదాసుగారిచే రచింపబడిన భక్తిరసప్రధానము ...	0—4—0
శ్రీ రామయోగిచరిత్రము — వేపూరి వెంకటసోమసుందరస్వాముల గారిచే రచితమగు వేదాంతవిషయము.	0—3—0
శ్రీసద్గురుశిష్యసంవాదము సచ్చిదానందబోధము. ...	0—1—0
మల్లికార్జునలింగశతకము	0—0—6
శ్రీశారదహరిశ్చంద్రచరిత్ర	0—6—0
శ్రీరామశతకము — భక్తిరసముసుపద్యములు ...	0—1—0
శ్రీసుజ్ఞానరత్నావళి — భజనకీర్తనలు. ...	0—1—0
వాసుదేవశతకము	0—0—6

ఈ గ్రంథములున్ను స్వదేశిగ్యారంటీ చిన్నకాపులున్ను ఇతర భక్తులచే రచించబడిన హరికథలు వగైరా పుస్తకములున్ను మావద్ద దొరుకును. పైగ్రంథములలో యేది కావలెను మావద్దనుండు గోదావరీపరిభావమను గ్రంథము చిత్తముగానీయబడును. పోస్టుఖర్చులు కొనువారే వహించవలెను. వలయువారు దిగువఅడ్రెసుకు వ్రాయుడి.

కేరా వెంకటకృష్ణయ్య అండ్ సన్సు,
వరిశింహారావుపేట
రాజమండ్రి.